క్లుప్తంగా

జల్ జీవన్ మిషన్ పనుల పరిశీలన



జి.సిగడాం: పెంట గ్రామంలో జల్ జీవన్ పనులను పరిశీలిస్తున్న ఏఈఈ భాగ్యలక్ష్మి

జి.సిగడాం: మండలంలో జల్ జీవన్ మిషన్ ద్వారా చేపడుతున్న ఇంటింటా కుళాయి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పనుల సమయంలో ప్రజలు సహకరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి అన్నారు. పెంట, ఆనందపురం గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పనులను మంగళవారం పరిశీలించారు. ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పైపులైన్లు వేస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పున్నాన అక్కలనాయుడు, మక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత



మృతుడి కుటుంబానికి తక్షణసాయం అందజేస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని వాండ్రంగి పంచాయతీ చీడిపేట గ్రామానికి చెందిన వి.చిన్న ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలను మంగళవారం అందించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బూరాడ వెంకటరమణ, సర్పంచ్ సాకేటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వడగా గౌరీశంకరరావు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఉన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక

జి.సిగడాం: మండలంలోని నడిమివలస ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సోంటేన అక్షయకుమార్ నవోదయలో 6వ తరగతి ప్రవేశానికి ఎంపికైనట్లు హెచ్ఎం టీకే రామకృష్ణ మంగళవారం తెలిపారు. రెండో విడతలో విద్యార్థి ఎంపికై నట్లు తెలిపారు. విద్యార్థికి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు చంద్రమౌళి ప్రత్యేక తరగతులు నిర్వహించారన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల వినతి

లావేరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో పాత పద్ధతిలో టీహెచ్ఆర్ ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ పంచాయతీ కార్యదర్శులకు అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని టీహెచ్ఆర్ పద్ధతిలో గతంలో అందజేయడం జరిగేదని, దానిని రద్దు చేసి ఫేస్ రీడింగ్ సిస్టం యాప్ ద్వారా ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. గర్భిణులు, బాలింతలు.. ఆస్పత్రులు, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఫేస్ రీడింగ్ సిస్టమ్ యాప్ ద్వారా టీహెచ్ఆర్ ఇవ్వడం కుదరడం లేదన్నారు. ఒక్కొక్కసారి సర్వర్ సమస్యల వల్ల యాప్ పనిచేయకపోవడం, సిగ్నల్స్ లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నామన్నారు.

ఘనంగా ఆదిత్యుని కల్యాణం



తాళిబొట్టును చూపిస్తున్న అర్చకులు సాందీప్‌శర్మ

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామి కల్యాణోత్సవం భాద్రపద బహుళ ఏకాదశి సందర్భంగా మంగళవారం ఘనంగా జరిగింది. శ్రీ ఉషా పద్మిని ఛాయా దేవేరులతో శ్రీ వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ మూర్తులుగా అనివేటి మండపంలో వేంచేసింపజేశారు. అనంతరం ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు ఇప్పిలి సాందీప్ శర్మ కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం కల్యాణ సేవకు హాజరైన భక్త దంపతులకు శేషవస్త్రాలతో పాటు తలంబ్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

బహుళ పంటలతో భూసారం

ఎచ్చెర్ల: ప్రకృతి వ్యవసాయం ద్వారా ఒకేచోట బహుళ పంటలను పండించడం వల్ల భూమి సారవంతం అవుతుందని కేశవరావుపేట ప్రకృతి వ్యవసాయం సమన్వయకర్త వై.చంద్రకళ అన్నారు. కేశవరావుపేట యూనిట్‌లోని ఎస్ ఎంపురం, కేశవరావుపేట, లక్ష్ముడుపేట, ఫరీదుపేట గ్రామాల్లోని రైతులకు పలు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకేచోట పలు పంటలు వేయడం వల్ల దురదృష్టవశాత్తు ఒక పంటపోయినా మరో పంట చేతికి వస్తుందన్నారు. దీనివల్ల భూమికి సూర్యరశ్మి ఎక్కువగా తగలకుండా ఉంటుందని, భూమి కొట్టుకుపోకుండా ఉంటుందన్నారు. పలు పంటలకు చీడపీడలు, పురుగులు రాకుండా ఉంటాయన్నారు. పలు పంటలతో పాటు కూరగాయల పంటల్లో సేంద్రియ ఎరువలను పిచికారీ చేయాలని సూచించారు. సిబ్బంది రాంబాబు, గున్నంనాయుడు, పద్మావతి, రాజేశ్వరి, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

- మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్: ఇప్పిలిలోని వైద్య శిబిరాన్ని సందర్శించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: ప్రజారోగ్యానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రజల వద్దకే వైద్య సిబ్బంది వెళ్లి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. ఇప్పిలి గ్రామంలో స్థానిక సర్పంచ్ లోలుగు శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయించారన్నారు. విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ప్రతి పేదవాడికి కార్పొరేట్ తరహా వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.వెంకట్రావు, ఎంపీడీవో రామ్మోహన్, డీసీఎంఎస్ చైర్మన్ గుండ కృష్ణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శాలిహుండంలో..

గార మండలం శాలిహుండం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఎంపీపీ గొండు రఘురామ్, నాయకులు పీస శ్రీహరి, ముందజేటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గ్రామాల్లోనే మెరుగైన వైద్యం

జి.సిగడాం: ప్రజారోగ్యమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, దీనికోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పెనసాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, సర్పంచ్ తొత్తడి రామారావు, ఎంపీటీసీ సభ్యుడు కుదిరెళ్ల గోవిందరావు, ఎంపీడీఓ నిశ్చెల, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే నిర్వహించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: ఇంటింటా సర్వే నిర్వహించి కుటుంబం యూనిట్‌గా రోగులను గుర్తించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఇబ్రహింబాద్-2 (పూడివలస) గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామం యూనిట్‌గా గుర్తించిన రోగులు, అవసరమైన వైద్య సేవలు, రోగుల ఆరోగ్య పరిస్థితులపై సమీక్షించారు. స్థానికంగా నయంకాని వ్యాధులకు ఆరోగ్యశ్రీ కింద సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోగులకు ఆరోగ్య సురక్ష కిట్లు అందజేశారు. ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ఎస్.ఎం.పురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, ఎంపీడీఓ రమాదేవి, స్థానిక సర్పంచ్ సర్పంచ్ జరగుళ్ల కృష్ణారావు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాత సీఎం జగన్



జి.సిగడాం: వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: పేద ప్రజల ఆరోగ్య ప్రదాత సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొచ్చెర్ల గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలకు రావాడ పీహెచ్‌సీ వైద్యులు సీహెచ్ రజినీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోనే వైద్య సేవలు అందజేస్తున్నారని, స్వల్ప ఆరోగ్య సమస్యలుంటే మందులు అందిస్తున్నారన్నారు. ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. 312 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యులు తెలిపారు. అరుగురుకి ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిఫర్ చేశామన్నారు. 54 మందికి కంటి పరీక్షలు చేసి 26 మందికి కళ్లద్దాలు అందజేశామన్నారు. ఆరుగురికి కంటి శస్త్ర చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిఫర్ చేశామన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బస్వ దురుగుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. శ్రీకాకుళం నగర కార్పొరేషన్‌లోని డీసీసీబీ కాలనీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు డాక్టర్లు చేస్తున్న సేవలను పర్యవేక్షించారు. ప్రజల చెంతకే వైద్య సేవలను తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు, అర్బన్ హెల్త్‌సెంటర్ చైర్మన్ రాజేంద్రకుమార్, డాక్టర్ పైడి మహేశ్వరరావు, బలగ పండరినాథ్, బిర్లంగి రామ్మోహన్, కొండల గణేష్, వానపల్లి రమేష్, తోట తారక్, ఊడి సంజన, గుడ్ల దాము, అల్లు కేశవ పాల్గొన్నారు.

లావేరు: ఇజ్జాడపాలెంలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



గార: శాలిహుండంలో పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు



లావేరు: ఇజ్జాడపాలెంలో ఓపీ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం రూరల్:ఇప్పిలిలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



ఎచ్చెర్ల క్యాంపస్: వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రణస్థలం: కొచ్చెర్లలో వైద్య సేవలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైద్య సేవలను పరిశీలిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

బెహరా మనోవికాస కేంద్రంలో నిత్యావసర సరుకులు పంపిణీ



చిన్నారులకు నిత్యావసర వస్తువులు అందజేసిన క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: అవయవాలు సరిగ్గా లేనివారికి అందరూ సహకరించాలని లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని బెహరా మనో వికాస కేంద్రంలో ఉన్న మానసిక చిన్నారులకు నిత్యావసర వస్తువులను మంగళవారం పంపిణీ చేశారు. వీటిని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ బరాటం విశ్వేశ్వరరావు, మాధురి దంపతులు సమకూర్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. మనిషికి ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతడి జీవితం హ్యాపీగా సాగుతోందన్నారు. చిన్న వైకల్యం ఉన్నా జీవితాంతం పీడిస్తుందన్నారు. మానసిక ఆరోగ్య బాగలేక సతమతమవుతున్న వారు సమయానికి మందులు, ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, సెక్రటరీ రామ్‌గోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు ఉమాకవి, కామేష్, ఆంజనేయులు, ఈశ్వరరావు, వైశ్యరాజు రాజు, బెహరా మనోవికాస కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆర్.ఆదిలక్ష్మి

ఎచ్చెర్ల క్యాంపస్: సాంకేతిక విద్య చదవుతున్న విద్యార్థులు నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీకాకుళం మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ఆదిలక్ష్మి అన్నారు. కళాశాలలో మంగళవారం ఒక్కరోజు ఎంబెడెడ్ సిస్టమ్స్ యూజింగ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే అందుకు తగిన నైపుణ్యాలు అవసరమన్నారు. ఇంటర్నెట్ వినియోగంలో ఎంబెడెడ్ సిస్టమ్స్ కీలకమైనదన్నారు. మార్పుతున్న కాలానుగుణంగా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, యాప్స్ వంటి వాటిపై అవగాహన ఉండాలన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, ప్రయోగాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు పి.యక్షసాయి, జి.మణికంఠరావు విద్యార్థులకు సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. హెచ్ఎంఐ ఇంజినీరింగ్ సర్వీసెస్ హెచ్ఆర్ మేనేజర్ ఎం.సురేష్, విభాగాధిపతులు కె.శ్రీనివాసరావు, పి.కవిత పాల్గొన్నారు.

సురక్ష శిబిరాలకు అనూహ్య స్పందన

- సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు

శ్రీకాకుళం: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో గత నెల 30వ తేదీ నుంచి జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను మహిళలు ఎక్కువగా సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు నగర పాలక సంస్థ పరిధిలో ఆరు వైద్య శిబిరాలను నిర్వహించారు. అక్టోబర్ 31 వరకు మొత్తం 16 వైద్య శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో 36,991 గృహాలు ఉన్నాయి. వీటికి ఇంటింటి సర్వేను పూర్తి చేశారు. ఇప్పటి వరకు జరిగిన ఆరు వైద్య శిబిరాల్లో 1915 మంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోగా వీరిలో 1191 మంది మహిళలే ఉన్నారు. పురుషులు కంటే మహిళలు ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. 1915లో 677 మంది కంటి సంబంధిత పరీక్షలు చేయించుకున్నారు. 120 మందికి వెలుగు పథకం ద్వారా కంటి అద్దాలను పంపిణీ చేశారు. మరో 100 మందిని మెరుగైన వైద్యం కోసం కంటి ఆస్పత్రులకు తరలించారు. అవసరం అనుకుంటే కంటి సబంధిత శస్త్ర చికిత్సలు ఉచితంగానే చేస్తారు. 1915 మందిలో 720 మందికి మధుమేహం, రక్తపోటుతో పాటు మరికొన్ని దీర్ఘ కాలిక వ్యాధులను గుర్తించి మందులను పంపిణీ చేశారు. గుండె సంబంధిత పరీక్షలు చేస్తూ తేడాలు ఉన్నవారిని మెరుగైన వైద్యం కోసం సిఫార్స్ చేస్తున్నారు.

‘స్టాంపు రుసుం పెంపు సరికాదు’

శ్రీకాకుళం పాతబస్టాండ్: న్యాయ వాదుల సంక్షేమ నిధి స్టాంపుల రుసుం పెంపుపై న్యాయవాదుల్లో ఆందోళన నెలకొంది. వివిధ రకాల కోర్టుల్లో కేసులకు సంబంధించి న్యాయవాదులు నిరంతరం దాఖలు చేస్తున్న అన్ని రకాల పిటిషన్లపై ఇరవై రూపాయల విలువైన సంక్షేమ నిధి స్టాంపు అతికించాలనే నిబంధనను తక్షణం ఉపసంహరించాలని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమా మహేశ్వర రావు, చౌదరి లక్ష్మణ రావు డిమాండ్ చేశారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నిబంధన న్యాయవాదులకు భారంగా మారుతుందన్నారు. స్టాంపు రుసుం పెంపుపై పునరాలోచన చేయాలన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన నాయకులు



విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎచ్చెర్ల: విజయవాడలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ మీడియా హెడ్ సజ్జల భార్గవరెడ్డిని ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. లుకలాపు అప్పలనాయుడు, రాష్ట్ర ఉమెన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలిని రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ బల్లాడ జనార్దన రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పైడి శ్రీనివాసరావు విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ నాయకులు డోల సాయి, పతివాడ గురునాయుడు ఉన్నారు.

తల్లిదండ్రుల సహకారంతోనే ఉత్తమ ఫలితాలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. హెచ్ఎం టి.నారాయణమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతోనే విద్యలో మంచి ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. మధ్యాహ్నం భోజనం, అకడమిక్ క్లాస్ వర్క్ అమలు వంటి అంశాలను వివరించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. విద్యా ప్రగతితో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసమన్నారు. పేరెంట్స్ మోనటరింగ్ కమిటీ చైర్మన్ సత్తారు గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామవలంటీర్‌కు నియామకపత్రం అందజేత

ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారాంపురం సచివాలయం పరిధిలో గ్రామ వలంటీర్‌గా చల్ల లక్ష్మణరావు ఎంపికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మొదలవలస చిరంజీవి నియామక పత్రం అందజేశారు. స్థానిక నాయకుడు దుంప చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ఆధారాలుంటేనే ఓట్ల తొలగింపు



మాట్లాడుతున్న ఎస్‌డీసీ మురళీకృష్ణ

రణస్థలం: ఎచ్చెర్ల నియోజవకర్గంలోని 309 పోలీంగ్ కేంద్రాల పరిధిలోని పక్కా ఆధారాలుంటేనే ఓట్లు తొలగింపు చేపడుతున్నామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి పి.మురళీ కృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్నీ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఓటర్ల జాబితా, చేర్పులు, మార్పులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల మండలంలోని బొంతలకోడూరు గ్రామానికి చెందిన పలువురు ఓట్ల తొలగింపుపై, బూత్ లెవెల్ అధికారులు సక్రమంగా పనిచేయటం లేదని ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్‌డీసీ.. మాట్లాడుతూ అన్ని పార్టీల ప్రతినిధులు సూచనలు, క్షేత్రస్థాయి పరిశీలన తరువాత పక్కాగా ఆధారాలుంటే ఓట్లు తొలగిస్తున్నామన్నారు. ఓటు చేర్పాలన్నా స్థానికంగా ఉంటునట్లు అడ్రాస్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, జి.సిగడాం తహసీల్దార్లు టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఆలయ హుండీల ఆదాయం రూ.1.70 లక్షలు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పాత బ్రిడ్జి రోడ్డులో ఉన్న కనకదుర్గ అమ్మవారి దేవాలయం హుండీల ఆదాయం 1,70,343 రూపాయలు వచ్చినట్టు ఈవో శ్యామలరావు తెలిపారు. హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. ఈ ఆదాయం ఆరు నెలల 20 రోజులకు వచ్చిందన్నారు. దేవాదాయశాఖ తరపున రవికుమార్, ఆలయ ధర్మకర్త, అర్చకులు ఎం.బుచ్చిబాబు పాల్గొన్నారు.

యువతతోనే సామాజిక మార్పు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మెరుగైన సమాజం, సామాజిక మార్పు కోసం యూత్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్బులు దోహద పడతాయని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన జూనియర్, యూత్ రెడ్ క్రాస్ కమిటీ జిల్లా స్థాయి సమీక్షలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛంద సేవ చేయడం ద్వారా విద్యార్థులు, యువతకు మానవత్వం బోధ పడుతుందని చెప్పారు. జూనియర్ రెడ్ క్రాస్ (జే.అర్.సి), యూత్ రెడ్ క్రాస్ (వై.అర్.సి)లలో అధిక సంఖ్యలో విద్యా సంస్థలు, విద్యార్థుల ఎనల్‌రోల్‌మెంట్ జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతి నెలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమవుతుందని నవీన్ పేర్కొన్నారు. డీఎంహెచ్ఓ బి.మీనాక్షి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పి.జగన్మోహన రావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, సబ్ కమిటీ కన్వీనర్ పి.శ్రీకాంత్, అర్.ఐ.ఓ దుర్గారావు, అర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సురేఖ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

శ్రీకాకుళం అర్బన్: హడ్కో కాలనీలోని 2, 3 అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ బి.శాంతిశ్రీ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దస్త్రాలను తనిఖీ చేశారు. పిల్లల హాజరుపట్టికను పరిశీలించారు. తక్కువ బరువుగల పిల్లల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

పరిశోధనలపై అవగాహన పెంచుకోవాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థి దశ నుంచే పరిశోధనలపై ఆసక్తిని పెంచుకోవాలని విశాఖ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కె.మధుసూదనరావు అన్నారు. పాఠశాలలో ఈనెల నాలుగో తేదీ నుంచి నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులతో రాకెట్ల తయారీ విధానం, అది పనిచేసే తీరును వివరించారు. రాకెట్ మోడల్‌ను పిల్లలతో తయారు చేపించారు. చంద్రయాన్-3 విశిష్టతను విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు వివరించారు.

జాతీయ స్థాయిలో రాణించాలి:జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయస్థాయి పోటీల్లో రాణి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ ఆకాంక్షించారు. కేరళలోని త్రివేండ్రం వేదికగా జరిగిన 4వ సౌత్ జోన్ పెన్కాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో పట్టణంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు. వీరిని తన కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ అభినందించారు. స్కూల్ డైరెక్టర్ సత్యప్రసాద్, రమేష్, ప్రిన్సిపాల్ అర్జున్ చక్రవర్తి పాల్గొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులు పాట్నలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై నట్టు చెప్పారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



పిల్లలకు పళ్లు అందజేస్తున్న జడ్జి సన్యాసినాయుడు

శ్రీకాకుళం కల్చరల్: శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా ఎప్పుడూ కాపాడుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బెహరా మనోవికాస కేంద్రంలో ఉన్న బాల బాలికలకు అందుతున్న వసతులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యం కలిగిన వారికి సేవ చేయడం ఎంతో మంచి విషయమన్నారు. కార్యక్రమంలో న్యాయవాది గేదెల ఇందిరా ప్రసాద్.. బెహర మనోవికాస కేంద్రానికి ఒక బియ్యం బస్తా, పండ్లు వితరణ చేశారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకురాలు శ్యామల, విజయ భాస్కర్ పాల్గొన్నారు.